# ప్రతికళ్ళు



కుమారి సామవేదుల
గీతారాణి

చీకటి రేఖలు కొద్దికొద్దిగా ముసురు కొంటున్నాయి। చల్లటి గాలులు వీస్తున్నాయి.

సమయం ఆరున్నర అయింది.

చౌదరిగారి ఇంటి ముందర వూరి జనమంతా గుంపులు,గుంపులుగా గుమిగూడారు.

ఇదే మరో సమయంలో అయితే ఆ వూరు ఈపాటికి నిద్రపోతుంది। ప్రతీ ఇంటి తలుపులు మూసుకొంటాయి। ఇళ్ళలో జనం ప్రాణాలు అరచేత పట్టుకొని ఉంటారు.

ఎవరూ కంటినిండుగా నిద్రపోరు। ఎప్పుడు తెల్లవారుతుందా అని చూస్తారు। తల్లులు పిల్లల్ని గుండెలకు హత్తుకొని పడుకుంటారు। మగవాళ్లు పైకి బింకంగా కన్పిస్తూ లోలోపల ఏ క్షణాన ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో అనేసి బెదిరిపోతూ ఉంటారు.

ఏ రాత్రివేళో గాండ్రుమని పులి అరుపు విన్నడి.. ఆ వెంటనే మనిషి ఆర్తనాదమో, జంతువు అరుపులో విన్న

**1981 చక్రపాణి నాలుగవ అవార్డు పొందిన కథ**

దితే అందరి గుండెలు కొంత తేలికపడ తాయి, కానీ ఆ తేలికలో ఓ రకమైన వేదన ఉంటుంది! ఆ మర్నాడు ఏ తల్లి గుండెపగిలేలా ఏడుస్తుందో, ఏ భార్య పసుపుకుంకాలు చెరిగిపోతాయో నని విచారిస్తూ కూర్చుంటారు.

ఆ మర్నాడు ఏడుపులూ, ఓదార్పులు, విచారాలు సమస్యకు పరిష్కార మార్గాలు ఆలోచించటాలు.

ఆ సమస్యకు పరిష్కార మార్గమే సిన్హా రాకకు కారణం! సిన్హా ఆ వూరికి మకుటం లేని మహారాజని చెప్పొచ్చు! అతను జమిందారు! జమిందారుల చేతుల మీద నడుస్తున్న వూరది

సిన్హా వారానికోసారైనా ఈ వూరు వస్తుంటాడు! ప్రజల మంచిచెడ్డలని చూడటానికి మాత్రం కాదు! ఆ వూళ్లో చౌదరిగారి ఇంట్లో పంటమనిషిగా పని చేస్తున్న అందాల చుక్క కోసం.

తన భార్యకే కాదు ఏ స్త్రీకీ చుక్క అందం లేదనుకుంటాడతను!

బ్రహ్మదేవుడు తీరుబాటుగా తయారు చేసినట్లు ఉంటుంది చుక్క! దాని వయస్సు ఇరవై సంవత్సరాలు! అది మరీ ఇష్టం సిన్హాకి! ఆ వయస్సు స్త్రీని అందుకోవటంలో ఉంటుంది ఆనందమంతా అనుకుంటాడు సిన్హా.

అతను ఈ వూరు వచ్చినా గంటా లేదా రెండు గంటలు కాలం మాత్రమే ఉంటాడు! ఆ మాత్రం కాలంలోనే చుక్క అందాలని తాగేస్తూ, వీలయితే దాని చేతిని తాకుతూ ఆనందాన్ని అనుభవిస్తుంటాడు.

ఈసారి పెద్దపనిమీద వచ్చాడు.

వూరి ప్రజలంతా పెద్దపులిని చంపమని అర్థించారు! నివాసం చౌదరిగారి ఇంట్లోనే.

సిన్హా కోరికలకి. ఆ ఆకలి చూపులకి ఆనకట్ట రంగడు.

చుక్క-చక్కదనానికి సరైన జోడులా వాడిని సృష్టిచేసి పంపాడా దేవుడు! అంతో ఇంతో చదువుకున్నవాడు! చౌదరిగారి ఇంట్లో పనిచేస్తున్నాడు.

ఇరవైనాలుగేళ్ళ రంగడికి—దృఢమైన శరీరం! నొక్కుల జుత్తు. అందంగా ఉంటాడు ఆ ఇద్దరి పెళ్ళి చౌదరిగారి చేతులమీదుగానే జరుగుతుందని వూరందరికీ తెలుసు! ఇంకా ఆ సమయం రాలేదు! ఇంతలో సిన్హా చూపు చుక్కపై పడింది.

* * *

సిన్హా జీప్ ఆగింది.

అందులోంచి హుందాగా కిందకు దిగుతున్నాడతను! అతని చేతిలో గన్ మిలమిలలాడుతున్నది.

సిన్హాని . అతని చేతిలో గన్‌ని చూసి వూరిప్రజలంతా తృప్తిగా నిట్టూర్చారు.

అతని కళ్లు మాత్రం పులికళ్ళలా మెరుస్తూ చుక్కకోసం చూస్తున్నాయి.

సిన్హా రెండు ధ్యేయాలతో ఇక్కడకి వచ్చాడు: ఒకటి పులిని చంపటం. రెండు అందమైన చుక్కని అనుభవించడం

ఆ రాత్రినుంచే పులివేట ప్రారంభం అయింది.

* * *

అడవి అంతా నిర్జనంగా ఉంది

పైన పుచ్చపువ్వులాంటి వెన్నెల కాస్తోంది.

ఆ వెన్నెల్లో సిన్హాకళ్లు పులికళ్లలా మెరుస్తున్నాయి

సాయంత్రం నుంచి అడవిలో తిరుగుతున్నాడు. చీకటి పడేసరి ఒక చెట్టు కొమ్మపై ఎక్కి కూర్చున్నాడు.

అక్కడకి దగ్గర్లో చిన్న చెరువుంది.

జంతువునిగాని, మనిషినిగాని చంపి తిన్న పులి నీటికోసం ఆ ప్రాంతానికి వచ్చి తీరుతుందని సిన్హా వూహ. ఆ వూహతోనే అతను అక్కడే కాపు వేసాడు

మనిషి చాలా జాగ్రత్తగా ఉంటున్నాడు. చేతిలో గన్ దృఢంగా పట్టుకున్నాడు. వేలు ట్రిగ్గర్ పైనే ఉంది: అది పులి కనపడ్డ క్షణాన పేలటానికి సిద్ధంగా ఉంది.

చిత్రం.

పులి ఆ ప్రాంతాలకై రాలేదు: అసలు దాని అరుపే విన్పడలేదు. వేటగాడు పులి కోసం ఎలాగయితే కాపువేస్తాడో, అది గ్రహించిన పులి అంతకు మించిన తెలివి తేటలతోఅతన్నితప్పించుకుతిరుగుతుంది.

పంజా దెబ్బ కొట్టాలని పులి: తుపాకీ గుండు పేల్చాలని వేటగాడు. ఇద్దరూ ఒకే పట్టుదలతో ఉంటారు.

తెలతెలవారింది.

సిన్హా చెట్టు దిగాడు జీప్ దగ్గరకి నడిచాడు. నిద్రలేమితో అతని కళ్లు ఎర్రని చింతనిప్పుల్లా ఉన్నాయి. తిరుగు ప్రయాణం పట్టాడు.

అప్పటికే వూరంతా నిద్రలేచింది.

వూళ్లోకి పులి రాలేదు: అందుకే అందరకు ఎంతో ఆనందంగా ఉంది: ఇన్నాళ్లకి వూరు ప్రశాంతగా నిద్రలేచింది. హాయిగా ఎవరి పనుల్లో వాళ్లు పాల్గొన్నారు

సిన్హా జీప్ ఆగింది.

గన్ జీప్‌లోనే ఉంచి, పెరటివైపు నడిచాడు.

చుక్క [illegible] తలని నీరెండలో ఆర బెట్టుకుంటున్నాది: ఆమె దగ్గరగా వచ్చాడు సిన్హా

వాళ్ళ ఊరికి కొద్ది దూరంలో ఒక స్త్రీ పిల్లోని ఉంది: జనమంతా ఆమెకి పెట్టిన పేరు పిచ్చిది. రంగడు, చుక్క మాత్రం దానికి లచ్చి అని పేరు పెట్టుకున్నారు.

సిన్హాని ఎప్పుడయితే చూసిందో అప్పుడే వెనక్కి పరిగెట్టింది. అతను అంతగా పట్టించుకోలేదు. ఆమె ఎవరో అతనికి తెలుసు: అయినా అదో పిచ్చి పని అనుకున్నాడు.

అతను... అతని చేతుల్లో చుక్క:

సిన్హా చేతుల్లో బాణందెబ్బతిన్న పిట్టలా గిలగిలలాడుతోంది చుక్క.

అతను చుక్క ఎర్రని అధరాలకోసం ఆమె ముఖంమీదికి వంగుతున్నాడు.

చుక్క బలమంతా ఉపయోగించి రెండు చేతులతో అతన్ని వెనక్కి నెట్టింది.

ఎర్రమట్టిలో పడ్డాడు సిన్హా.

చుక్క వీధిలోకి పరిగెట్టింది.

చౌదరిగారు అరుగుమీద కూర్చొని చుట్ట వెలిగించుకుంటున్నారు. ఆయన భార్య భర్తకి కొద్దిదూరంలో నిల్చొని బియ్యంలో రాళ్లు ఏరుతున్నది.

పాలవాళ్లు ... నీళ్లవాళ్లు... పనుల్లోకి వెళ్ళేవాళ్లు నడుస్తున్నారు.

అంతమంది ఉండగా సిన్హా నిర్భయంగా చుక్క చేతిని దొరకబుచ్చుకున్నాడు.

"అయ్యగోరూ. అమ్మగోరూ ... నన్ను రచ్చించండి!" చుక్క సిన్హాచేతిలో నలుగుతున్న తన చేతిని విడిపించుకొనే ప్రయత్నం చేస్తూనే అందరినీ తనని కాపాడమని వేడుకొంటోంది.

అదే సమయానికి ఎటువైపు నుంచి వచ్చాడో రంగడు పులిలా ఆ ఇద్దరి మధ్యకు దూకాడు. చుక్క, సిన్హాల చేతులు మారమైపోయాయి.

పిచ్చిది దూరంగా నిలబడి చూస్తున్నది. అదే వెళ్లి రంగణ్ని పిలుచుకు వచ్చిందని సిన్హాకి తెలియదు.

"అరేయ్! నా సుక్క సేతిని పొట్టుకొందుకు నీ కెన్ని గుండె లుండాలిరా!" రంగడు ఉద్రేకంతో వూగిపోతూ అతని మీదకు వెళ్ళోయాడు.

అంతమందిలో సిన్హా చుక్క చేతిని పట్టుకున్నప్పుడూ, ఆమెని బలంగా తన మీదకు లాక్కొంటున్న దృశ్యం చూస్తున్నప్పుడూ అంతా అతి సామాన్యంగా, ఏమీ జరగనట్లు నిల్చొని చూస్తున్న వాళ్లంతా ఇప్పుడు రంగణ్ని క్రోధంగా చూసాడు.

"రంగా!" చౌదరిగారు పీకావేశంతో పిలిచారు.

సిన్హా మీదకు వెళ్లబోతున్న రంగడు ఎక్కడివాడు అక్కడే ఆగిపోయాడు.

"ఆయన ఎవరనుకుంటున్నావు • మన వూరి పెద్ద! మన కష్టసుఖాలని చూసే మనిషి! ఇప్పుడు వూరందరిని పులిబారి నుంచి కాపాడటానికి వచ్చిన దేవుడు! ఆయన్ని నువ్వు అంటావా! తప్పుకాదూ!" చౌదరిగారి మాటలకి రంగడి శిరసు నేలకు వంగిపోయింది

సిన్హా ముఖం చూడటానికి అయిష్టతని చూపిస్తూ అలా తలవంచుకొనే "నన్ను చెమించడయ్యా!" అన్నాడు.

సిన్హా దేహం అప్పటికే బాగా దెబ్బ తిన్నాది! బట్టలనిండా, ఒంటినిండా ఎర్ర మన్ను మరకలతో అసహ్యంగా ఉంది! అది చుక్కచేసిన పరాభవం! దానికే అతడి హృదయం అవమానంతో సలసలా




కాగిపోతున్నాది। ఇప్పుడు తన వూరిలో అఫ్టారాల్ ఓ పనివెధవ తనని నువ్వు అంటూ తనకి ఎదురుతిరగటం– ఇది మరీ అవమానం। దీనికి ప్రతీకారం?

"చాదరిగారూ!" విటారుగా అయ్యాడు.

"నేను గాని పులిని చంపి మిమ్మల్నందర్నీ రక్షించాలని మీకుంటే ఒక్క రాత్రి చక్క నాది కావాలి। మీ రంతా ఆలోచించుకోండి। అంతా ఓ నిర్ణయానికి రండి। దాన్ని కాపాడాలనుకుంటే

ఈ సాయంత్రమే నేను పట్నం వెళ్లిపోతాను!" సిన్హా కళ్లు చుక్కని కసిగా చూసాయి.

ఆమె శిలాప్రతిమలా నిలిచిపోయింది.

ఎన్నో జతలకళ్లు చుక్కని మింగేలా చూసాయి! చినబాబు పులిని చంపడానికి వస్తున్నారంటే అంతా ఎంతగానో పొంగిపోయారు! అతను తమపాలిట దేవుడని పొంగిపోయారు! కానీ ఇంతలోనే చుక్క తనిలా అడ్డంపడి తమ ఆనందాన్ని పాడుచేసింది! దాని ఒక్క రాత్రి శీలం కోసం వెనుకంజ వేస్తే ఇంకెన్ని ప్రాణాలు పోతాయో? దాన్ని కాపాడాలని చూస్తే- మళ్లీ ఏడుపులు గుండెల్లో దడలు పెడబొబ్బలు

"చినబాబూ! మీరు అనవసరంగా ఆవేశపడకండి! ఒక్క చుక్క కోసం మా వూరి జనాన్నంతటిని చంపుకోము! తమరు పులిని చంపిన రాత్రే చుక్క మీ స్వంతం అవుతుంది!.

"ఇది అన్యాయం . !" చుక్క చేతుల్లో ముఖాన్ని దాచుకొని వెక్కి వెక్కి రోదించసాగింది.

"బాబయ్యా!" రంగడు పిలిచాడు.

"అయినా, నాకు ఒక షరతు!".

సిన్హా భృకటి ముడి పడింది.

"ఏమిటాషరతు?" అన్నాడుక్రూరంగా.

"మీకు, నాకు మూడేరోజులు గడువు! ఈ గడువులో మీరు పులిని చంపితే చుక్కని మీ సంతోసానికి వొదులుకొంటి! నాను చంపితే అది నాదవుతుంది!".

గుడ్! అన్నట్లు పొగరుగా తల ఎగరేసాడు సిన్హా. ఈ వప్పందం అతనికో ఆటలా ఉంది! చౌదరి తదితరులు కొంత మేరకు తృప్తిపడ్డారు! చినబాబు గెలిచినా, చుక్కని కాపాడుకొందుకు రంగడు గెలిచినా పులి చస్తుంది!.

ఒకవేళ ఇద్దరూ ఓడిపోతే —

"ఓకే! మనిద్దరికీ ఇదే వప్పందం! గడువు మూడురోజులు? నువ్వు ఓడిపోతే చుక్క నాదే! ఒకవేళ......" అతను గర్వంగా నవ్వి భుజాలు ఎగరేసి "నాకు ఓటమి లేదు!" అనేసి లోపలికి వెళ్లిపోయాడు.

"మావా!" చుక్క కన్నీటితో రంగడిని హత్తుకుపోయింది! ప్రేమగా ఆమె వెన్ను నిమురుతుండిపోయాడు.

"చుక్కా! నేను నిన్ను దక్కించుకొంటాను! ఆ పులిని చంపేస్తాను!".

"ఎట్టా చంపుతావు మావా! అయినట్టైతే సేతిలో తుపాకుంది!" చుక్క రుద్ధస్వరాన అంది.

అంతవరకూ నిలోని అంతా చూస్తున్నపిచ్చిది వాళ్లిద్దర్నీ సమీపించింది.

"ఆ పులిని ఎలా చంపాలో నేను చెప్తాను రంగా! నాతో రా!" అందామె గంభీరంగా.

చౌదరిగారు లోలో నవ్వుకున్నారు.

మిగతావాళ్ళంతా ఆపిచ్చిదానితోపాటే రంగణ్ని ఓ పిచ్చివెధవగా జమ కట్టి

తమ దారిన వెళ్ళిపోయారు.

రంగడు మాత్రం ఆ పిచ్చిదాని మాటలకు ఎంతో విలువిస్తాడు. అది మాట్లాడటం చాలా తక్కువే అయినా ఆ మాటల్లో సత్యం ఉంటుంది. అందుకనే చుక్కని వదిలి ఆమె వెంట నడిచాడు.

* * *

"ఇది గన్!" పిచ్చిది పాడుబడిన ఇంట్లోంచి గన్ తీసుకువస్తుంటే రంగడు గుడ్లు తేలవేసాడు.

'నిజమే. దాన్ని తను సిన్హా దగ్గర చూసాడు. అలాంటిదే ఈ లచ్చికి ఎలా వచ్చింది?'

"నీకు షూటింగ్ నేర్పిస్తాను. ఆ పులి కళ్లు ఈ వూరి జనంపై పడకుండా చంపెయ్. నీరుదిలా చుక్కని నీదాన్ని చేసుకో" అందామె విశ్వాలమైన స్వరాన.

"లచ్చీ, నువ్వు . వెర్రిదానివి కావు. అసలు నువ్వు సామాన్య మనిసివి కావు. చెప్పు ఎవరు నువ్వు?" వాడు ఆమెని ఆశ్చర్య ద ృ ష్ట ి ల తో చూస్తూ ప్రశ్నించాడు.

"నేను.. నే నెవర్ని? హు యామ్ ఐ. ఎస్ నేను పిచ్చిదాన్ని.. అవును రంగా నేను పిచ్చిదాన్ని" దృఢంగా అంది.

* * *

అది ఆఖరి రోజు—

ఈ రెండురోజులూ ఇద్దరికీ పులి దొరక లేదు. పులికోసం రాత్రంతా వెతికి, వెతికి ఉదయం ఇంటికి వస్తున్నారు.

ఒకరు ఒక ఆడదాన్ని రక్షించడం కోసం, ఒకరు ఆఆడదాన్ని కాంక్షించటం కోసం చేస్తున్న ప్రయత్నాలలో ఇది ఆఖరి ప్రయత్నం.

సిన్హా జీప్‌లో అడవికి వెళ్ళిపోయాడు.

రంగడు గన్ భుజానికి తగిలించు కొని పిచ్చిదాని దగ్గరకి వచ్చాడు. వంగి ఆమె పాదాలకు నమస్కరించాడు. ఆమె అతన్ని పైకి లేవనెత్తింది. వాత్సల్యంగా అతని శిరసు నిమిరింది.

"న్యాయం, ధర్మం ఈ లోకంలో పూర్తిగా అంతరించిపోలేదనే నీకు అప జయం లభిస్తుంది. పరస్త్రీని కాంక్షించిన వాడికి పతనం తప్పదని పురాణాలు కూడా చెప్తున్నాయి. ధర్మం ఒక్క పాదంమీద నడిచినా సరే నీకు విజయం లభిస్తుంది. వెళ్లిరా!".

రంగడు ఒకే ఒక్కసారి చుక్కని చూసాడు.

కన్నీటితో దైన్యంగా శోకమూర్తిలా నిల్చుందామె.

"ఎల్లొస్తాను సుక్కా!" రంగడు జీర బోయిన గొంతుతో చెప్పి వెళ్లిపోయాడు.

చుక్క దుఃఖాన్ని ఆపుకోలేనిదానిలా రెండుచేతుల్లో ముఖాన్ని దాచేసుకొని ఇంట్లోపలికి వెళ్లిపోయింది.

ఒంటరిగా మిగిలిపోయింది పిచ్చిది.

తనెవరు? అప్పుడు ప్రశ్నించు కొందామె. ఆ ప్రశ్నకు సమాధానంగా అంతరాత్మ 'సునీత జమిందారిణి

మసీత ! అంది.

ఈ సిన్హా తనకి మరిది. తన భర్త తమ్ముడు. ఇతను తన భర్తని వేటకు తీసుకు వెళ్తుండేవాడు. తనకి, తన భర్తకి వేటంటే చాలా ఇష్టం. ఇద్దరూ అప్పుడప్పుడూ అడవికి కలసి వెళ్తుండేవారు.

ఓసారి ఇద్దరూ కలసి అడవికి వెళ్లారు. ఇద్దరి చేతుల్లో గన్స్ ఉన్నాయి. ఉన్నట్లుండి ఓ వైపునుంచి అరుపు వినబడింది. ఆ గొంతు తనకు పరిచయం ఉన్నట్లుగా అనిపించింది. మరో ప్రక్క మనసుకీడును శంకిస్తోంది. భర్తని అటు వెళ్లొద్దని కోరింది. అయినా అతను ఎవరో ఆపదలో ఉన్నారని అటువైపుగా పరిగెత్తాడు. తను జీప్‌లో ఒంటరిగా కూర్చుంది.

ఐదునిముషాలు .... పదినిముషాలు గడిచినాయి ... ఉన్నట్లుండి ... పులి గాండ్రింపు విన్పడింది ... అరుస్తోంది పులి. ఆ వెనుక భర్త వేసిన కావుకేక అడవి అంతా ప్రతిధ్వనించింది.

తను గన్ పట్టుకొని పరిగెత్తింది. దూరంగా చెట్లమధ్య రక్తపు మడుగులో భర్త ... ఆ చుట్టూ సిన్హా, అతని మనుషులు ... పులిగోళ్లతో ... పులికళ్లతో క్రూరంగా నిలబడ్డ సిన్హా తనని చూశాడు. తనని కూడా చంపెయ్యమని తన మనుషుల్ని పంపాడు.

పరిగెత్తింది తను ప్రాణభయంతో. అప్పటికే చేతిలో గన్ వెంటబడిన వలు గుర్చి నిర్దాక్షిణ్యంగా కాల్చిపారేసింది.

ఆ తరవాత నాలుగేళ్లు గడిచాయి. ఆ గన్ పాడుబడిన ఓ ఇంట్లో దాచింది. తను రంగడి పంచన చేరింది.

ఈ నాలుగేళ్లలో తనెంతో మారిపోయింది. కానీ సిన్హా ఇంకా ఆరోగ్యంగా ఉన్నాడు. అన్నగారిని చంపేసి ఆస్తికి వారసులు లేకుండా చేసుకున్నాడు. తల్లిని తండ్రిని ఏదో మారుమూల చిన్నగుడిసెలో ఉంచి గంజినీళ్లు పోస్తున్నాడని అంటారు కొందరు. ఎప్పుడో వాళ్లు చనిపోయారని అంటారు కొందరు. పైకిమాత్రం సిన్హా దేవుడంటారందరూ.


• • •

సమయం పదకొండున్నర అయింది.

రంగడి కాళ్లు లాగేస్తున్నాయి. ఒంట్లో శక్తికూడా బాగా క్షీణించిపోయింది. మరో ప్రక్క దాహంతో నాలుక పిడచ కట్టుకుపోతున్నాది.

సాయంత్రంనుంచి అడవి అంతా గాలిస్తున్నాడు. పులి అడుగుజాడలు కూడా లేవు. అలా ... అలా లోపలికి వెళ్లిపోతున్నాడు. అదే ఆఖరి రోజు. ఆ రోజుతో పులిని చంపటమో, తను చావటమో ఏదో ఒకటి జరగాలి. అదే పట్టుదలతో అతను ఎన్ని మైళ్లు నడిచాడో చెప్పలేం. కానీ విరామం లేకుండా ఆరుగంటలు సేపు నడుస్తుండటంతో అతను బాగా అలసిపోయాడు.

కళ్లుమాత్రం చురుగ్గాపన్చేస్తున్నాయి. వేళ్లు ట్రిగ్గర్‌ని వదలి అరఅంగుళం



కూడా ప్రక్కకు కదలడంలేదు.

తల విదిలించాడతను। నాలుకతో పెదవులు తడుపుకున్నాడు। చుట్టూ చూసాడు.

ఎడంవైపు కొద్ది దూరంలో చెట్ల మధ్యలో కింద పల్లంలో తళతళ మెరుస్తూ చిన్న చెరువు కన్పించింది.

ఆత్రంగా అటు వెళ్ళాడు రంగడు.

పల్లంలోకి దిగాడు। గన్ ప్రక్కన పెట్టాడు। మోకాళ్ల మీద కూర్చొని రెండు చేతులతో నీళ్ళని చెదరగొట్టి దోసెళ్ళనిండుగా నీళ్ళు తీసుకొని తాగాడు.

కడుపు నిండుగా నీళ్ళు తాగి లేచి నిల్చున్నాడు.

యధాలాపంగా తల తిప్పి చూసాడు। అతనికి పది .... పదిహేను అడుగుల దూరంలో పులి.... మాన్‌ఈటర్.. క్షుద్ర జంతువు నాలుగు కాళ్ల మీదనా కూర్చొని ఉంది। దాని కళ్ళు చీకటిలో రెండు గాజు

దీపాల్లా మెరుస్తున్నాయి! నాలుక చప్పరిస్తున్నాది.

అరసెకెండు కాలంలో రంగడి ఒళ్లం తా చెమటలతో తడిసి ముద్దయిపోయింది.

అంతలో పైనుంచి చెట్టుమీద నుంచి సిన్నా గొంతు కసిగా నవ్వుతూ వినిపించింది.

"రంగా! గన్ పట్టుకొని అడవిలోకి రాగానే సరికాదు! పులి ఎత్తులు తెలియాలి! అది ఒక్క వేటగాడికే సాధ్యం. ఆ పులి మొదట్లో మాటువేసిందని నాకు తెలుసు! అందుకే నేను చెట్టు దిగలేదు! ఇప్పుడది నిన్ను చంపుతుంది! నేను దాన్ని చంపుతాను! రేపు రాత్రి చుక్క నా కౌగిట్లో .... చుక్క అందాలు ...." పగలబడి నవ్వుతున్నాడు సిన్నా

అలాగే నిలిచిపోయాడు తను

పులికూడా అలాగే కూర్చుంది.

రంగడి మస్తిష్కం మొద్దుబారింది! ఆలోచించటానికి కూడా అవకాశం లేదు! గన్ ఎంతో దూరంలో లేదు! ఒక అడుగు దూరంలో ఉంది.

కానీ కాలు కదిపితే పులి అమాంతం మీదపడుతుంది! అతను శిలాప్రతిమలా నిలిచిపోయాడు.

చెట్టుపైనున్న సిన్నాలో సెకండ్ సెకండ్‌కి టెన్షన్ పెరిగిపోతున్నాది! ట్రిగ్గర్ మీద వేళ్లు ప్రక్కకి తప్పేసాయి! ఉత్సుకతగా వంగి చూస్తున్నాడు.

రంగడి కళ్లముందర చుక్క దైన్య వదనం అగుపడింది! 'మాఁవా!' అని పిలుస్తోంది ఆవేదనగా.

వాడి ఒంట్లో రక్తం నయగరావేగాన ప్రవహించింది.

అటు పులి. ఇటు తను! ఇలా ఎంతసేపు? అట్టేసేపు ఉండదు! మరో నిమిషానికైనా పులి తనమీదకు దూకుతుంది! అది మూడురోజులై మనిషి మాంసం రుచిచూడలేదు! ఈ మూడు రోజులు ఇద్దరు వేటగాళ్ల బారినుంచి తప్పించుకు తిరుగుతున్నాది! ఇప్పుడు ఇద్దరిలో ఒకడు నిరాయుధుడుగా ఎదురు పడిపోయాడు.

మరో క్షణానికైనా అతనిమీదకు అది దూకితీరుతుంది! ఈలోగా అతను చిన్న ప్రయత్నానికి పూనుకున్నాడు.

కాలు కొద్దిగా అంటే అరఇంచీ జరిపి ఉంచాడు.

పులి ఒక అడుగు ముందుకు వేసింది.

రంగడి కాలు వెనక్కి పడింది.

పులి మళ్లీ కాళ్లమీద కూర్చొని నాలుక చప్పరిస్తోంది. కళ్లు, ముక్కు చిట్లిస్తోంది.

'మాఁవాఁ! నన్ను రచ్చించు!' చుక్కగొంతు రంగడి గుండెల్లో మారు మ్రోగింది

'మాఁవాఁ! నువ్వు ఇజయంతో తిరిగి రాకపోతే నాను గన్నేరుకాయలు తివి సత్తానే గాని ఆడికి దక్కను!' అడవికి బయలుదేరే ముందర చుక్క అన్న

మాటలు ఇప్పు డతని చెవుల్లో రింగు మన్నాయి.

'నాను సచ్చిపోతామ, నా సుక్కి సచ్చిపోద్ది। పులిని అడు సంపేత్తాడు। పెజలంతా సంతోసిత్తారు। తనూ సుక్కీ ఈడ కలుసుకోలేకపోయినా పైన కలుసుకుంటారు।' అతడు బ్రతుకుమీద ఆశ వదులుకొన్నాడు.

తుది ప్రయత్నంతో కాలు జరుపుతూ, తన చేతిని ఇంచీ ... ఇంచీ క్రిందకు జరిపాడు.

పులి అడవి అంతా దద్దరిల్లిపోయేలా గాండ్రించి, రెండు కాళ్ళమీదా లేచి విల్లాని రంగడిమీదకు దూకింది.

పులి అతని మీదకు దూకటానికి సెకండ్లకాలం వ్యవధి తీసుకొంది। ఆ వ్యవధిలో ధర్మం కాపాడబడింది। పరస్త్రీ వ్యామోహంతో కీచకుడు, దుర్మార్గపు ఆలోచననతో దుర్యోధనుడు మొదలైన వాళ్ళంతా ఎలా పతనమైనారో సిన్నాకూడా అలాగే పతనమైనాడు

చెట్టుకొమ్మమీద కూర్చొని అద్భుత దృశ్యాన్ని చూస్తున్నట్లు తనని తనే మరిచిపోయి, తల కిందకు వంచి చూస్తున్నాడతను। అదే సమయంలో ఏదో విషకీటకం సిన్నా కాలుపై కాటు వేసింది.

"అబ్బా" అని మూల్గి, చేతుల్లో గన్‌ని కిందికి వదిలేసాడు। తనని తను నిల ద్రొక్కుకోలేక గన్‌తోపాటే దబ్బునవి కిందపడ్డాడు। అయితే ఇదంతా సెకండ్లలో జరిగింది.

అదే సమయంలో పులి రంగడిమీదకు దూకటం, ఆ ఇద్దరికీ ఉన్న మధ్య దూరంలో సిన్నా పడటం జరిగిపోయింది.

రంగడి గుండెల్లో దిగబడాల్సిన పులి పంజా సిన్నా గుండెల్లో దిగబడిపోయింది। రెండుగా చీలిపోయింది గుండె

ఒక్క క్షణంకూడా ఆ సమయాన్ని వృధాపరుచుకోలేదు రంగడు। వెంటనే గన్ తీసి, పులి మెదడుకి గురిచూసి వరుసగా నాలుగుసార్లు పేల్చాడు.

సర్, సర్‌మని వెలువడిన బుల్లెట్స్ పులి మెదడులో జొరబడినాయి। అలాగే క్రింద వాలిపోయింది.

పులి పంజావిండా సిన్నా రక్తమాంసాలు విండిఉన్నాయి। ఒక ప్రక్కనుంచి సిన్నా నెత్తురు, మరో ప్రక్కనుంచి పులి నెత్తురు. రెండూ కలసిపోయి నేలమీద ప్రవహిస్తున్నాయి.

తృప్తిగా నిట్టూర్పు విడిచాడురంగడు.

వాడి పెదవులు చిన్న దరహాసంతో విచ్చుకున్నాయి। గన్ భుజానికి తగిలించుకొని వూరివేపు నడుస్తున్నాడు ప్రశాంతంగా.

రంగడి మనోనేత్రంముందు రెండు కళ్ళు మెరుస్తూ కన్పిస్తున్నాయి। ఆ కళ్ళు చుక్కి అందమైన కళ్ళు.